# పరిశుద్ధ లేఖనములు

## 252 దేవుని వాక్యము

రా – ఖరహరప్రియ తా – అట

దేవుఁ డిచ్చిన దివ్యవాక్య మి – దేను మన కో యన్నలారా = భావ శుద్ధిని జేయు ఘన శుభ – వర్తమానము దీని పేరు ॥దేవుఁ డిచ్చిన॥

1. భయముతో భక్తితో c జదివినc – ప్రాపు క్రీస్తుc డటంచుc దెల్పును = దయా మయుcడగు దేవుcడే మన – తండ్రి యని బోధించు నెల్లెడ ॥దేవుc డిచ్చిన॥
2. సత్యశాంతము లంకురించును – సత్క్రియా ఫలములును బొడమును = నిత్యజీవము గలుగు దానన్–నిస్సందేహముగ నుండును ॥దేవుc డిచ్చిన॥
3. ఈ సుమంగళ దివ్యవాక్యము–నిప్పుడే మీ రనుసరించుcడు = దోసములు నెడబాసి మోక్షపుc – త్రోవc గోరిన వారలెల్లరు ॥దేవుc డిచ్చిన॥
4. పాపములలో నుండి విడుదలc – పరమ సుఖ మని దలcతు రేనియుc = తాప మార్పును లేచి రండి – త్వరగc క్రీస్తుని శరణు బొందను ॥దేవుcడిచ్చిన॥
5. దురిత ఋణములు దీర్చు మధ్య – స్థుండు గావలె నన్న వారలు = త్వరగ రండీ త్వరగ రండీ – వరదుడౌ క్రీస్తు కడ కిపుడె ॥దేవుc డిచ్చిన॥
6. మరణమునకై భయము నొందెడి – మానసము గల వార లెల్లరు = పరమ శాంతి యొసంగు క్రీస్తుని – పజ్జ డాయcగ రండి వేగము ॥దేవుc డిచ్చిన॥
7. నిర్మలాంతఃకరణ సౌఖ్యము –నిజముగా నిలవెదకువారు = ధర్మచిత్తుండైన క్రీస్తుని – దరికి రండి రండి వేగము ॥దేవుc డిచ్చిన॥
8. మోక్ష రాజ్యముc జేరc గోరెదు – బుద్ధి గలిగిన వార లెల్లరు = రక్ష కుండగు యేసు నొద్దకు – రండి రండి విశ్వసించుచు ॥దేవుc డిచ్చిన॥

–పురుషోత్తము చౌదరి



## 253 పరిశుద్ధగ్రంథము

రా – హి॥ భైరవి తా – చాపు

దేవుని గ్రంథము–దినదినము చదువుము = పావనమార్గము – జీవము సత్యము ॥దేవుని॥

1. ఎంచి తలంచుము – మించిన గ్రంథము = అంచితముగను రెం – డంచుల ఖడ్గము ॥దేవుని॥
2. తేనియమధురము – తినుము ప్రతిదినము = ధ్యానముసేయుము – దానన బ్రదుకుము ॥దేవుని॥
3. నాథుని వాక్యము – అరయుము భాగ్యము = పాదపు దీపము – భక్తుల కవచము ॥దేవుని॥
4. ఆత్మల శాంతము – అభయము శ్రేయము = ఆత్మలకు బలము – అనయము సౌఖ్యము ॥దేవుని॥
5. పాపము శాపము – పలువిధతాపము = పాపును వేగము – దాపున జేరుము ॥దేవుని॥
6. మదినిది నిరతము – పదిలము చేయుము = సదమల జ్ఞానము – సవిధము మోక్షము ॥దేవుని॥

## 254 ప్రభుని వాక్యామృతము

రా – ఖరహరప్రియ తా – ఆది

ప్రభువా పంపుమా – నీ– శుభవర్షము నిమ్మా = ప్రబలంబుగ నీ వాక్యం బనెడి– విభవామృతము కురియcజేసి ॥ప్రభువా॥

1. వాడియున్నట్టి – యీ – మోడు వృక్షములే = వడిగాc జిగురు పెట్టి పూచి – గాఢంబుగను ఫలము లియ్యc ॥ప్రభువా॥
2. నీ వాక్యానల – శ్రీ – దేవా పంపుము = భావాఘముల మాడ్చి మనముల్ – పావనంబు బొందునటులc ॥ప్రభువా॥